keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

శుక్రవారం, జూన్ 02, 2023 పేజీలు : 08

## నిబంధనలకు నీళ్లు..

- మార్కులే లక్ష్యంగా వేసవి తరగతులు
- పాల్వంచ గౌతమీ పాఠశాల యాజమాన్యం నిర్వాకం..
- 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతున్నా.. విద్యార్థుల జీవితాలతో చెలగాటం
- పట్టించుకోని మండల విద్యాశాఖ అధికారి
- అర్హతల్లేని ఉపాధ్యాయులతో పాఠశాల నిర్వహణ
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం

2

# అదిరేలా ఉత్సవాలు..

- రాష్ట్ర అవతరణ వేడుకలు విజయవంతం చేయాలి....
- జూన్ -02 నుంచి జూన్ -22 వరకు 21 రోజుల పాటు ప్రతి రోజూ కార్యక్రమాలు
- కార్యక్రమాల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం
- దశాబ్ది ఉత్సవాలలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపు
- ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఉత్సవాలు విజయవంతం చేయాలి
- రాష్ట్ర ఏర్పాటు తదుపరి జరిగిన ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలిసేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఐడిఓసి కార్యాలయం నుండి రాష్ట్ర దశాబ్ది వేడుకలపై అన్ని శాఖల జిల్లా, మున్సిపల్ కమిషనర్లు డివిజన్, మండల అధికారులు, గ్రామ కార్యదర్శులతో టెలీ కాన్ఫరెన్స్

**శామ్, జూన్ 01(కెరటం ప్రతినిధి)**

జూన్ 2 నుండి 22వ తేదీ వరకు 21 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. గురువారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జిల్లాలో 21రోజులు పాటు ప్రతి రోజు నిర్వహించు కార్యక్ర మాలపై జిల్లా, మున్సిపల్, డివిజన్ మండల, గ్రామ పంచా యతీ కార్యదర్శులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా 21 రోజుల పాటు ప్రతిరోజు నిర్వహించు కార్యక్రమాలకు సంబంధించి కేటాయించిన విధులు పకడ్బందీగా, ప్రశాంతంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయా లని చెప్పారు. ఈ సందర్భంగా ప్రతి రోజు చేయాల్సిన కార్యక్రమాల షెడ్యూల్ వివరించి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ రేగా కాంతారావు హాజరుకానున్నారని, ప్రగతి మైదానంలోని అమరవీరుల స్తూపానికి ఉదయం 8.30 గంటలకు నివాళులు అర్పిస్తారని, తదుపరి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఉదయం 9 గంటలకు జాతీయ పతాకావిష్కరణ చేస్తారని తెలిపారు.

జూన్ 3న రైతు దినోత్సవం సందర్భంగా జిల్లాలోని 67 రైతు వేదికల వద్ద క్లస్టర్ ల వారీగా స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో కార్యక్రమాలు, వ్యవసాయంలో సాధించిన ప్రగతి, వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలు, ప్రకృతి విపత్తులకు గురికాకుండా ముందస్తు సాగు ప్రణాళికలు, అధిక పంటల దిగుబడి సాధించుటకు జాగ్రత్తలను వివరించడం జరుగుతుందని, అనంతరం రైతులతో ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి సహపంక్తి భోజనాలు చేయనున్నట్లు తెలిపారు.

జూన్ 4న సురక్ష దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖచే జిల్లా స్థాయిలో కార్యక్రమాలు ఉంటాయని, మహిళా భద్రత కోసం ఏర్పాటు చేసిన షీ టీంలు మొదలగు తెలియజేస్తు పోలీస్ లతో ర్యాలీ జిల్లా కేంద్రంలో పెట్రోలింగ్ కార్స్, బ్లూ కోట్స్, ఫైర్ వాహనాలతో రాలి నిర్వహిస్తామని అన్నారు.

జూన్ 5న తెలంగాణ విద్యుత్ విజయోత్సవం నియోజకవర్గ స్థాయిలో, సింగరేణి ఏరియాలో నిర్వహిస్తామని, వ్యవసాయ రంగంలో 24 గంటల ఉచిత విద్యుత్తు, పరిశ్రమలకు పవర్ హాలిడే లేకుండా 24 గంటల సరఫరా, నాయి బ్రాహ్మణులు, రజకులకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు మొదలగు లబ్ధిదారుల సమక్షంలో వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు.

జూన్ 6న పారిశ్రామిక ఉత్సవం అన్ని పారిశ్రామిక ప్రాంతాల్లో నిర్వహిస్తున్నామని, టీఎస్ ఐపాస్ ద్వారా వచ్చిన పరిశ్రమలు, అందిన ఉపాధి, సులభతర అనుమతుల విధానం, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, టీ ఐడియా, టి ప్రైడ్ ద్వారా బడుగు బలహీన వర్గాల వారు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు చేస్తున్న కృషి మొదలగు అంశాలను వివరిస్తామని తెలిపారు.

జూన్ 7న సాగునీటి దినోత్సవం నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తామని, సీతారామ ఎత్తిపోతల పథకం పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం వల్ల కలిగిన ప్రయోజ నాలను వివరిస్తూ ప్రసంగాలు ఉంటాయని తెలిపారు. జూన్ 8న ఊరూరా చెరువుల పండుగ ప్రతి గ్రామ, మున్సిపాలిటీ స్థాయిలో సాయంత్రం వేళ చెరువు కట్ట వద్దకు బోనాలు, బతుకమ్మ లతో, మత్య కారులు వలలతో ఊరేగింపుగా బయలు దేరాలని, కట్ట మైసమ్మ పూజలు, అనంతరం చెరువు కట్టపై ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులచే సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

జూన్ 9న వివిధ శాఖలలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలపై సంక్షేమ సంబరాలు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించడంతో పాటు లబ్దిదారులకు గొర్రెల పంపిణీ, ఇళ్ల పట్టాలను అందించనున్నట్లు తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ ఉంటుందని, సంక్షేమ రంగంలో ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించడంతో పాటు కలిగిన ప్రయోజనాలను తెలియజేస్తామని తెలిపారు.

జూన్ 10న జిల్లా స్థాయిలో తెలంగాణ సుపరిపాలన దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని, ప్రజలకు చేరువ అయ్యే విధంగా ప్రతి శాఖలో వచ్చిన మార్పులు, దానివల్ల కలిగిన లాభాలను వివరిస్తామని చెప్పారు. జూన్ 11న జిల్లా స్థాయిలో సాహిత్య దినోత్సవంలో కవి సమ్మేళనాలు, కవితల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 12న పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రన్ నియోజకవర్గం స్థాయిలో ఉంటుందని చెప్పారు. జూన్ 13న మహిళా సంక్షేమ దినోత్సవం నియోజకవర్గస్థాయిలో ఏర్పాటు చేసి మహిళలకు, బీడీ కార్మికులకు పెన్షన్, ఒంటరి మహిళల పెన్షన్, మొదలగు వివిధ సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ, మహిళా ఉద్యోగులకు సన్మానం చేయనున్నట్లు తెలిపారు. జూన్ 14న వైద్య ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అందిస్తున్న వైద్య సేవలపై వివరించడంతో పాటు, కెసిఆర్ కిట్స్, న్యూట్రిషన్ కిట్ లను నియోజకవర్గ స్థాయిలో అందించనున్నట్లు తెలిపారు. మన జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీ, నర్సింగ్ కళాశాలల్లో పండగ వాతావరణంలో వేడుకలు నిర్వహిస్తామని అన్నారు.

జూన్ 15న పల్లె ప్రగతి దినోత్సవం గ్రామ స్థాయిలో నిర్వహించి పల్లె ప్రగతి ద్వారా ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలు, దేశవ్యాప్తంగా మన గ్రామాలకు వచ్చిన ప్రాముఖ్యత, అవార్డులు, మెరుగుపడిన పారిశుధ్యం, పచ్చదనం మొదలగు అంశాలను వివరిస్తామని, ప్రతి గ్రామ పంచాయతీలో ప్రగతి నివేదిక చదివి వినిపిస్తామని, ఉత్తమ సర్పంచులు, ఎంపీపీలను సన్మానించనున్నట్లు తెలిపారు. జూన్ 16న మున్సిపల్ ప్రాంతాల్లో పట్టణ ప్రగతి దినోత్సవం ఉంటుందని, మున్సిపాలిటీలలో వచ్చిన మార్పులు, ప్రజలకు అందుతున్న సేవలు కల్పించిన మౌలిక సదుపాయాలను వివరించడం జరుగుతుందని



చెప్పారు. జూన్ 17న గిరిజన గ్రామాల్లో గిరిజన ఉత్సవం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 18న మంచినీళ్ల పండుగ సందర్భంగా ప్రజాప్రతినిధులు, విద్యార్థులతో మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ సందర్శన ఉంటుందని, గ్రామంలో మహిళలచే సభ నిర్వహించి త్రాగునీటి కోసం కలిగిన ఇబ్బందులను అధిగమించిన అంశాలని వివరిస్తామని అన్నారు. జూన్ 19న హరితోత్సవంలో మొక్కలు నాటే కార్యక్రమా లను గ్రామ, పట్టణ ప్రాంతాల్లో చేపట్టనున్నట్లు తెలిపారు. జూన్ 20న తెలంగాణ విద్యా దినోత్సవం సందర్భంగా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతి విద్యా కేంద్రం, లైబ్రరీలలో కార్యక్రమాలు నిర్వహణతో పాటు బుక్స్, యూనిఫార్మ్స్ పంపిణీ చేయనున్నట్లు, అలాగే పూర్తి అయిన మన ఊరు మన బడి పనులను ప్రారంభించ నున్నట్లు తెలిపారు. జూన్ 21న ఆధ్యాత్మిక దినోత్సవం నిర్వహించి దేవాలయాలు, మసీదులు, చర్చిలు, ఇతర ప్రార్థన మందిరాలలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహిం చనున్నట్లు తెలిపారు. జూన్ 22న గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయిలో అమరులకు నివాళులు అర్పించు కార్యక్రమంతో దశాబ్ది ఉత్సవాలు ముగుస్తాయి అని తెలిపారు. దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాలలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో పాల్గొని 21 రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# నిబంధనలకు నీళ్లు..

- మార్కులే లక్ష్యంగా వేసవి తరగతులు
- పాల్వంచ గౌతమీ పాఠశాల యాజమాన్యం నిర్వాకం..
- 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతున్నా.. విద్యార్థుల జీవితాలతో చెలగాటం
- పట్టించుకోని మండల విద్యాశాఖ అధికారి
- అర్హతల్లేని ఉపాధ్యాయులతో పాఠశాల నిర్వహణ
- విచ్చలవిడిగా ఫీజులు వసూళ్లు
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం



**శామ్, జూన్ 01(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థానిక పాల్వంచ పట్టణ కేంద్రంలోని గౌతమి పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వేసవి తరగతులు నిర్వహిస్తున్నారు. తొమ్మిదవ తరగతి పూర్తైన విద్యార్థులకు పాఠశాల ప్రారంభం కాకముందే తరగతులు నిర్వహిస్తున్నారు. ఎస్ఎఫ్ఐ నాయకత్వం పాఠశాలను సందర్శించిన సందర్భంలో తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం మాట్లాడుతూ పాల్వంచ పట్టణ కేంద్రంలో విచ్చలవిడిగా వేసవి తరగతులు నిర్వహిస్తున్నప్పటికీ మండల విద్యాశాఖ అధికారి చోద్యం చూస్తున్నారని అన్నారు. రెండు మండలాలకు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న మండల విద్యాశాఖ అధికారి ప్రయివేటు పాఠశాలల పట్ల కనీస పట్టింపు లేదన్నారు. ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్నా తనకేమీ సంబంధం లేనట్లు వ్యవహరిస్తున్నారు. గౌతమి పాఠశాలలో అర్హులైన ఉపాధ్యాయులు లేరనీ, డిగ్రీ అర్హతతో తరగతులు భోదిస్తున్నారనీ, టెక్నికల్ విద్యనభ్యసించిన వారు పాఠశాల విద్యార్థులకు తరగతులు భోదిస్తున్నారనీ అన్నారు. టీచర్ ట్రైనింగ్ కోర్సు బీఈడీ చేసిన ఉపాధ్యాయులు లేకుండా విద్యార్థులకు పాఠాలు భోదిస్తున్నా మండల విద్యాశాఖ అధికారి పట్టించుకోవడం లేదన్నారు. అర్హతల్లేని ఉపాధ్యాయులతో పాఠశాల నిర్వహిస్తున్న గౌతమీ పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రోజూ 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతుంటే విద్యార్థుల జీవితాలతో తనకేమీ పట్టనట్టు వ్యవహరిస్తూ తరగతులు నిర్వహిస్తున్న పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని కోరారు. పాఠశాల సందర్శనలో ఎస్ఎఫ్ఐ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి నవీన్ కొట్టే సిబ్బందితో మాట్లాడుతూ వేసవి సెలవులు నిర్వహించే పాఠశాలల యాజమాన్యాల నిర్లక్ష్యం పట్ల మెతుక వైఖరి ప్రదర్శిస్తున్న ఎంఈవో విధులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.



# దేశానికే తెలంగాణ ఆదర్శం

- సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి పరుగులు
- సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ టాప్
- అన్ని వర్గాలకు పెద్ద పీట వేసిన సీఎం కేసీఆర్
- జెడ్పీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్
- తెలంగాణ రాష్ట్ర 10వ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు



**శామ్, జూన్ 01(కెరటం ప్రతినిధి)**

దేశానికే తెలంగాణ ఆదర్శమని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ టాప్‌గా నిలిచిందని, సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు పెద్ద పీట వేస్తూ వారికి సముచిత స్థానం కల్పిస్తున్నారని జెడ్పీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది అవతరణ దినోత్సవాల సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు జెడ్పీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనేక పోరాటాలు, త్యాగాలు, బలిదానాలతో పార్లమెంటరీ ప్రజాస్వామిక పద్ధతిలో పోరాడి సాధించుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో దూసుకెళ్ళన్నామన్నారు. తొమ్మిదేళ్ల అనతి కాలంలోనే దృఢమైన పునాదులతో సుస్థిరతను చేకూర్చుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం నాటి ఉద్యమ నినాదాలను వొక్కొక్కటిగా అమలు చేస్తున్నదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీరు, తాగునీరు, విద్యుత్తు, విద్య, వైద్యం, రోడ్లు, తదితర మౌలిక వసతులను, స్వల్పకాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలతో కల్పన చేసుకుంటూ వస్తున్నామన్నారు. భారత దేశంలో 29వ రాష్ట్రంగా అవతరించిన తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశానికి, సహచర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచే స్థాయిలో నిలబెట్టుకున్నందుకు గర్వంగా ఉందన్నారు.సమైక్య రాష్ట్రంలో విస్మరించబడిన రంగాలను, వొక్కొక్కటిగా ఓపికతో, దార్శనికతతో అవాంతరాలను లెక్కజేయకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ చక్కదిద్దుకుంటూ వస్తున్నారని అన్నారు. తెలంగాణ సమాజం తొంభైశాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలతో నిండివున్న నేపథ్యంలో వారి అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరింత ప్రగతిని సాధిస్తాం అని జెడ్పీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్ తెలిపారు.



## నవీన్ మెమోరియల్ ట్రోఫీ ప్రారంభించిన పోట్ల

**శామ్, జూన్ 01(కెరటం ప్రతినిధి)**

లక్ష్మీదేవి పల్లి మండలం ఎదురుగడ్డ పంచాయితీలో బట్టు అరుణ్ ఆధ్వర్యంలో నవీన్ మెమోరియల్ టోర్నమెంట్‌ను మాజీ ఎమ్మెల్సీ టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన క్రీడాకారులతో మాట్లాడుతూ భారతదేశంలో నేడు అత్యధికంగా ఉన్నటువంటి యువకులు క్రీడా స్ఫూర్తితో ఉండడంవల్ల అనేక రకాల చెడు వ్యసనాలకు దూరంగా ఉండడమే కాక శారీర దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని మెరుగుపరచుకోవడానికి క్రీడలు చాలా మేలు చేకూరుస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండడం మంచిదని తెలిపారు. అనంతరం ప్రతి ఒక్క క్రీడాకారుని పరిచయం చేసుకొని వారితో క్రికెట్ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో పోట్ల నాగేశ్వరరావుతో పాటు రావూరి నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లాడి నరసింహారావు, జిల్లా విద్యార్థి నాయకుడు అజ్మీర సురేష్ నాయక్, ఉస్మాన్, భట్టు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.





## బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**శామ్, జూన్ 01(కెరటం ప్రతినిధి)**

బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి విగ్రహాలతో ఊరికి శోభను తెచ్చిపెడుతుందని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం, టేకుల బంజర గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్న బొడ్రాయి ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల్లో పాల్గొన్న నాగా సీతారాములు గ్రామ దేవతలకు స్థానికులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటి నుండో ప్రతి గ్రామంలో బొడ్రాయి, గ్రామదేవతల విగ్రహాలను సంప్రదాయ పద్ధతిలో ప్రతిష్టించుకుంటూ సంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహిస్తున్నారని తెలిపారు. బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్టాపనతో ఊరికి కొత్త శోభ లభిస్తుందన్నారు. ఉత్సవాల సందర్భంగా ఎక్కడెక్కడే ఉండే ఇంటి ఆడబిడ్డలు, బంధువులు, కుటుంబసభ్యులు ఒక్క చోటికి చేరడంతో ప్రతి కుటుంబంలో ఆనందం నిండుతుందన్నారు. ఇటీవలి కాలంలో అకాల, వడగండ్ల వానలు అనేక ఇబ్బందులు పెడుతున్నాయని, రైతులకు నష్టాన్ని తెచ్చిపెడుతున్నాయని, అమ్మవారి కనికరంతో చెడగొట్టు వానలు ఆగిపోవాలని ఆయన వేడుకున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను రైతులు ఎలాంటి ఇబ్బందులులేకుండా అమ్ముకుని రైతులు సుభిక్షంగా ఉండేలా గ్రామదేవతల దీవెనలు ఉండాలని ఆయన ఈసందర్భంగా గ్రామదేవతలను వేడుకున్నారు. బొడ్రాయి, ముత్యాలమ్మ విగ్రహాల ప్రతిష్టాపనకు శ్రీకారం చుట్టడం అభినందనీయమని, అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు.



## పండుగలా తెలంగాణ

# రైతు దినోత్సవ ఉత్సవాలు

- రైతు వేదికల్లో పండుగ వాతావరణం ఉట్టిపడేలా ముస్తాబు చేయాలి
- ఉత్తమ ఫలితాలు సాధించిన రైతులను సన్మానించేందుకు జాబితా సిద్ధం చేయాలి
- ఎలాంటి లోటుపాట్లు రాకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలి
- జిల్లాలోని 67 క్లస్టర్ల రైతువేదికల్లో రైతు దినోత్సవ కార్యక్రమం
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**శామ్, జూన్ 01(కెరటం ప్రతినిధి)**

ప్రతి రైతు వేదిక మామిడి తోరణాలు, సీరియల్ లైట్లు, పూలతో పండుగ వాతావరణం ఉట్టిపడేలా ముస్తాబు చేయాలని కలెక్టర్ అనుదీప్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గురువారం 2వ తేదీ జరుగునున్న రాష్ట్ర అవత రణ వేడుకలు, 3వ తేదీ నిర్వహించనున్న తెలం గాణ రైతు దినోత్సవ ఉత్సవాలు ఏర్పాట్లు తదుపరి కార్యక్రమాలు నిర్వహణపై అన్ని శాఖల జిల్లా, మండల ప్రత్యేక అధికారులు, రెవిన్యూ, పంచా యతీ అధికారులతో టెలి కాన్ఫరెన్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన రైతులను సన్మానిం చేందుకు జాబితా సిద్ధం చేయాలని చెప్పారు. ఉచిత విద్యుత్తు, రైతుబంధు, రైతుబీమా తదితర పథకాల విశిష్టతపై లబ్ధిపొందిన రైతుల కుటుంబ సభ్యుల సందేశాలను సభలో రైతులకు తెలియచే యాలని చెప్పారు. వ్యవసాయ రంగంలో జరిగిన సంపూర్ణ ప్రగతిని వివిధ ఉచిత పథకాల ద్వారా ఒక్కో రైతుకు కలిగిన లబ్ధిని వివరించు విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. క్లస్టర్లో రైతులకు వ్యవసాయశాఖ ద్వారా వచ్చిన నిధుల గురించి వివరించాలని చెప్పారు. రైతువేదికల్లో ఏర్పాట్లు చేసేందుకు జారీ చేసిన చెక్ లిస్టు ప్రకారం ఎలాంటి లోటుపాట్లు రాకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని చెప్పారు. జిల్లాలోని 67 క్లస్టర్ల రైతువేదికల్లో రైతు దినోత్సవ ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ప్రతి రైతు వేదికలో వెయ్యి మందికి తక్కువ కాకుండా రైతులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని చెప్పారు. రైతు దినోత్సవ కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు చెప్పారు. రైతులందరితో సామూ హిక భోజనాలు ఏర్పాటు చేయాలని, భోజనాలు వద్ద రద్దీ లేకుండా క్రమపద్ధతి పాటించు విధంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. వేడుక లకు ప్రజా ప్రతినిధులను ఆహ్వా నించాలని, ప్రోటోకాల్ పాటించాలని చెప్పారు. ప్రథమంగా 3వ తేదీన రైతు దినోత్సవం కార్యక్ర మం నిర్వహి స్తున్నామని దిగ్విజయం చేయాలని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని, అధికారులు జాగ్రత్తలు పాటించి ఏర్పాట్లు చేయాలని చెప్పారు. గ్రామస్థాయి నుండి రైతులను, ప్రజలను మొబలైజ్ చేయాలని కార్యద ర్శులకు సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులకు సూచిం చారు. జూన్ 8వ తేదీన జరగనున్న ఊరూర చెరువుల పండుగ ఏర్పాట్లు గురించి ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకు న్నారు. కట్టమై సమ్మ పూజలు-చెరువు నీటికి పూజలు చేయాలని చెప్పారు. మహిళలు బతుక మ్మలతో వస్తారని, బతుకమ్మ ఆడిన తదుపరి నిమజ్జన కార్యక్రమం ఉంటుంది కాబట్టి చెరువు ల్లోకి వెళ్లకుండా రక్షణ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. 4వ తేదీన సంక్షేమ శాఖల అధికారు లతో సమీక్షా సమావేశం నిర్వహిస్తానని నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. తదుపరి 2వ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహించనున్న రోజు వారి కార్యక్రమాల ఏర్పాట్లు గురించి అధికారు లను అడిగి తెలుసుకు న్నారు. లోటుపాట్లు రాకుండా పకడ్బంది ఏర్పాట్లు చేయాలని ఆదేశిం చారు. ఈ టెలి కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ మిట్టపల్లి గ్రామ

## అధ్యక్షుడిగా మోదుగు బలరాం



**శామ్, జూన్ 01(కెరటం ప్రతినిధి)**

తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ సభ మండల అధ్యక్షుడు కోట బలరాం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎస్‌పి పార్టీ జిల్లా కోఆర్డినేటర్ ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్లో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకై బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాదులో జూన్ 10న జరిగే మహా గర్జన సభను విజయవంతం చేయాలని, అదేవిధంగా జూన్ 3న తల్లాడ మండలం ఆర్బి గార్డెన్లో జరిగే జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మిట్టపల్లి గ్రామ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. గ్రామ అధ్యక్షుడిగా మోదుగు బలరాం, ఉపాధ్యక్షుడిగా మాగంటి నాగరాజు, కార్యదర్శిగా మాగంటి కృష్ణ, సహాయ కార్యదర్శిగా బోల్లెపోగు నాగబాబుని నియమించారు. అనంతరం గ్రామ అధ్యక్షుడు మోదుగు బలరాం మాట్లాడుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతి ఒక్కరు సహకారంతో ముందుకు వెళ్తానని నాకు ఇచ్చిన పదవిని సమర్థవంతంగా నిర్వహిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాగంటి వెంకటేశ్వర్లు, కన్నెపోగు బలరాం, సురేష్, మాగంటి వెంకీ, మాగంటి వేణు, శివ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పోట్ల ఆధ్వర్యంలో

## సోనియమ్మ చిత్రపటానికి క్షీరాభిషేకం

**శామ్, జూన్ 01(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రాష్ట్ర టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ చిత్రపటానికి నేడు ఉదయం 10.30గంటలకు పాలాభిషేకం చేయడం జరుగుతుందని ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యక ర్తలు, ముఖ్య నాయకులు అందరు తప్పకుండా హాజరు కావాలని నాయకులు కోరారు.

# విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం

- వేతన ఒప్పందంలో విద్యుత్ కార్మికులకు తీవ్ర నష్టం చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- భద్రాచలంలో జూన్ 17,18 తేదీల్లో రాష్ట్ర క్లాసులు
- సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ పిలుపు



**శామ్, జూన్ 01(కెరటం ప్రతినిధి)**

కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నూతన విద్యుత్ చట్టం రద్దు కోసం సమస్యల పోరాటాలు నిర్వహించాలని, అందుకోసం తెలంగాణ రాష్ట్రంలోని విద్యుత్ రంగంలో పనిచేస్తున్న అన్ని స్థాయి కార్మికులు ఉద్యోగులను ఐక్యం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ పిలుపునిచ్చారు. తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ యు ఈ ఈ యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమావేశంలో ఏజే రమేష్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగం మొత్తాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి నూతన విద్యుత్ చట్టం తీసుకొచ్చిందని పేర్కొన్నారు. నూతన విద్యుత్ చట్టం వల్ల ప్రజలకు వివిధ రూపాల్లో అందుతున్న విద్యుత్ సబ్సిడీలు మొత్తం దూరం అవుతాయని సిఐటియు పేర్కొన్నది. విద్యుత్ రంగంలో పనిచేస్తున్న లక్షలాదిమంది ఉద్యోగులు కార్మికుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని పేర్కొన్నారు. సమస్త ప్రయోజనాలు ప్రజా ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ కార్మికులకు ప్రకటించిన పిఆర్సి లో కార్మికులకు తీవ్రమైన నష్టం జరిగిందని పేర్కొన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించి ఒప్పందాన్ని చేసిందని సిఐటియు విమర్శించింది. కార్మిక వ్యతిరేకమైన ఒప్పందాన్ని సిఐటియు బహిష్కరించిందని కార్మికులకు మెరుగైన వేతనాలు పెంచాలని హక్కులకు రక్షణ కల్పించాలని సిఐటియు నికరంగా పోరాడుతుందని ఏజే రమేష్ పేర్కొన్నారు. బిల్ కలెక్టర్లు పీస్ రేట్ కార్మికులు ఆర్టిజన్ కార్మికులు జేఎల్ఎం క్యాడర్ తదితరులకు పిఆర్సిలో తీవ్ర నష్టం జరిగిందని పేర్కొన్నారు. కార్మికుల ఆశలకు అభిప్రాయాలకు పిఆర్సి లో తగిన స్థానం కల్పించబడలేదని సిఐటియు విమర్శించింది. సిఐటియు బలపడటం ద్వారా మాత్రమే విద్యుత్ రంగంలో ఉద్యోగులు కార్మికుల్ని సంఘటితం చేయటం సాధ్యమవుతుందని అందుకోసం యుఈఈయు కార్యకర్తలు అందరూ పట్టుదలతో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కార్మిక చట్టాల్లో వస్తున్న మార్పులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను వాటి ప్రమాదాలను విద్యుత్ రంగం కార్మికులకు అవగాహన కల్పించడం కోసం జూన్ 17 18 తేదీలలో భద్రాచలంలో తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ యుఈఈయు సిఐటియు రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని ఈ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశానికి యూనియన్ భద్రాచలం డివిజన్ కార్యదర్శి పదిలం శ్రీనివాస్ అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి, యూనియన్ జిల్లా కార్యదర్శి, కోశాధికారి బొల్లి వెంకటరాజు, యూనియన్ నాయకులు శ్రీను, సీతారాములు, పి.శంకర్, వర్మ, కనుకు సత్యనారాయణ, జగన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మే నెలలో 114శాతం ఉత్పత్తి

- ఇప్పటి వరకు 505 వారసులకు కారుణ్య నియామకాలు
- ఈ నెల 5న సత్తుపల్లిలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు
- సింగరేణి అద్భుత ప్రగతి పుస్తక ఆవిష్కరణ, సంస్కృతిక కార్యక్రమాలు
- కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేష్
- మే నెల ఉత్పత్తి మరియు కార్యక్రమాలపై విలేకరుల సమావేశం




**శామ్, జూన్ 01(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియా 2023-2024 ఆర్థిక సంవత్సరం మే నెలకు కొత్తగూడెంఏరియా కు నిర్దేశించబడిన 10.14 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 11.53 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 114% ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం జరిగినది అని అదే విధముగా 2023-24 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి మే వరకు 20.27 లక్షల టన్నులకు గాను 22.90 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 113 శాతం ఉత్పత్తి లక్ష్యం సాదించమని, మార్చి నెలలో రోడ్డు, రైల్ ద్వారా 13.50 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగినధి అదే విధముగా 2023-24 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి మే వరకు 22.90 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగినధి అని కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేష్ పత్రిక ప్రకటనలో భాగంగా తెలియజేసారు.

కొత్తగూడెం ఏరియా ఇప్పటి వరకు 505 వారసులకు కారుణ్య నియామకాల క్రింద ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరిగినధి మరియు 55 మంధికి ఉద్యోగం బదులు ఏక మొత్తం చెల్లించటం జరిగినది. ఒకరికి నెలవారి బృతి మంజూరు చేయటం జరిగినది. ముఖ్యమంత్రి ఆదేశానుసారం 10 లక్షల వరకు ఇంటి రుణం పై వడ్డీని కొత్తగూడెం ఏరియా 373 దరఖాస్తులకు గాను 352 మంది మంజూరు పత్రాలు అందచేశామని, మిగిలిన 21 సరైన పత్రాలు సమర్పించినచో మంజూరు పత్రాలు అందచేస్తామని తెలిపారు. అదే విధముగా 10 లక్షల వరకు ఇంటి రుణం పై వడ్డీ కొరకు మంజూరు పత్రాలు తీసుకొన్న వారు 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను మే నెలలో 89 మందికి జూన్ నెల జీతం తొ చెల్లించటం జరుగుతున్నది. మిగిలిన వారికి సరైన పత్రాలు సమర్పించినచో జూలై నెల జీతంతో ఇవ్వటం జరుగుతుంది అని తెలియచేశారు. ఈ సంధర్భముగా కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సంధర్భముగా ఈ నెల 5న సత్తుపల్లి నందు గల జేవిఆర్ఓసిన డిగ్రీ కాలేజీ గ్రౌండ్ నందు తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనముగా నిర్వహించుచున్నామని అదే విధముగా సింగరేణి అధ్బుత ప్రగతి పుస్తక ఆవిష్కరణ, సంస్కృతిక కార్యక్రమాలు, కారుణ్య నియామక పత్రాలు అందచేయటం, 10 లక్షల వరకు ఇంటి రుణం పై వడ్డీ కొరకు మంజూరు పత్రాలు, ఇంటి రుణం పై వడ్డీకి చెక్కులను అందచేయటం, ఐఐటిఇ/ఐఐఎంలలో చదివే ఉద్యోగుల పిల్లలకు ఫీజు చెక్కులను అందచేయటం, ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానోత్సవం ఉంటుంది అని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జిఎం జక్కం రమేష్‌తో పాటు ఎస్ఓ టు జిఎం జి.వి.కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ వై.రఘు రామి రెడ్డి, ఏజిదఎం పర్సనల్ పి.సామ్యూల్ సుధాకర్, డిజిఎం(ఐఈ) యోహన్, పిఓ వికేఓసి శ్రీరమేష్, పివికే-5 ఏజెంట్ బి.రవీందర్, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ తావుర్య నాయక్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ డి.రమణా రెడ్డి, సీనియర్ పిఓలు సుధాకర్, ఎం.మురళి, కొఆర్డినేటర్ సాగర్, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంధి పాల్గొన్నారు.

# 11వ వేజ్ బోర్డులో కార్మికులకు తీవ్ర అన్యాయం

- కార్మికులకు అనేక నష్టదాయకమైన ఒప్పందాలు చేసి ఆర్థికంగా నష్టం
- జాతీయ సంఘాల నిజస్వరూపాన్ని కార్మికులు తెలుసుకోవాలి
- కొత్తగూడెం ఏరియా టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్
- పీవీకే 5గనియందు టిబిజికెఎస్ గేట్ మీటింగ్



**శామ్, జూన్ 01(కెరటం ప్రతినిధి)**

పీవీకే 5 గని యందు టిబిజికెఎస్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ పిట్ సెక్రటరీ చిలక రాజయ్య అధ్యక్షతన జరిగినది. ముఖ్య అతిధిగా టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ హాజరైనారు. ముఖ్య అతిధి రజాక్ మీటింగ్ ను ఉద్దేశించి మాట్లాడుతూ 11వ వేజ్ బోర్డులో కార్మికులకు చాలా ఎక్కువ జీతాలు పెంచామని ఇది జాతీయ సంఘాల ఘన విజయమని మీటింగ్ లలో చెప్పుకోవడం జరుగుచున్నది. కానీ బొగ్గు గని కార్మికులకు 11వ వేజ్ బోర్డులో అనేక నష్టదాయకమైన ఒప్పందాలు చేసి ఆర్థికంగా నష్టం చేయడం జరిగినది. 10వ వేజ్ బోర్డులో మినిమమ్ గ్యారంటీ బెనిఫిట్ 24శాతం, అలవెన్స్‌లు 49శాతం ఉన్నదాన్ని 11వ వేజ్ బోర్డులో బేసిక్ పెరుగుదలను 19శాతానికి, అలవెన్స్ లను 25శాతానికి తగ్గించడం, యూజి అలవేన్స్, స్పెషల్ అలవెన్స్, హెచ్‌ర్‌ఏ తదితర అలవేన్స్‌ను ఫ్రీజింగ్ చేసి జాతీయ సంఘాలు కార్మికులకు తీవ్ర అన్యాయం చేసినారు. ఇంక్రిమెంట్ రేట్‌ను, పెన్షన్, లీవ్ లు,గ్రాడ్యుటి, సిపిర్ఎంఎస్ హెల్త్ కార్డు పరిమితిని ఏ మాత్రం పెంచక పోవడం చాలా బాధాకరం. కనుక 11వ వేజ్ బోర్డులో కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిన జాతీయ సంఘాల నిజ స్వరూపాన్ని తెలుసుకోవాలని కార్మికులను కోరినారు. ఈ మీటింగ్‌లో పాల్గొన్నవారు రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, 11మెన్ కమిటీ మెంబెర్ కాపు కృష్ణ, బ్రాంచ్ సెక్రటరీ గడప రాజయ్య, స్ట్రక్చుర్ కమిటీ మెంబెర్ బూటుక రాజేశ్వర్ రావు,సకినాల సమ్మయ్య, ప్రభాకర్, నర్సయ్య, మధుసూదన్,పోశం శ్రీను, సవీర్, వేణుగోపాల్,సక్రు, సాంబయ్య,కృష్ణ,అమీర్ ఖాన్, భరత్, వెంకట్, ఈ. శ్రీనివాస్,విజయ్, సందీప్, ఇట్టబోయిన వెంకటేశ్వర్లు,చిన్ని, తదితరులు పాల్గొన్నారు.



## సమ్మర్ క్యాంప్‌ను పరిశీలించిన ఎండి.రజాక్

**శామ్, జూన్ 01(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియాలో సింగరేణి డబ్ల్యూపిఎస్ జిఏ అధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేష్ ఆదేశాల మేరకు 18 సంవత్సరాల లోపు ఉద్యోగుల, పరిసర ప్రాంత పిల్లలకు ప్రొ. జయ శంకర్ గ్రౌండ్స్ నందు నిర్వహించే సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, డబల్యూపిఎస్జిఏ హనరీ సెక్రటరీ అండ్ సీనియర్ పిఓ అజయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు సమ్మర్ సమ్మర్ క్యాంప్ నందు గల పిల్లలతో మాట్లాడుతూ చదువులతో పాటు క్రీడలు కూడా చాలా అవసరమని, ఆరోగ్యంగా ఉంచటమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. అనుభవజ్ఞులు అయిన కోచ్‌లచే ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ నేర్పించే ఈఫుట్ బాల్, ఫుట్ బాల్, అథ్లెటిక్స్, కిక్ బాక్సింగ్, హాకీ లలో పిల్లలు అందరూ క్రమశిక్షణతో నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, డబల్యూపిఎస్జిఏ హనరీ సెక్రటరీ అండ్ సీనియర్ పిఓ అజయ్, స్పోర్ట్స్ కొఆర్డినేటర్ రాజశేఖర్, మోహన్ రెడ్డి, భరత్, శ్రీనివాస్, కోచ్ లు రాము, టిఆర్ఎస్ రాజు, అభిలాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## 2022-23 ఆర్థిక సంవత్సరానికి బలమైన ఆర్థిక ఫలితాలు ప్రకటించిన బ్రైట్‌కామ్ గ్రూప్

**హైదరాబాద్, జూన్ 01(కెరటం ప్రతినిధి)**

2022-23 ఆర్థిక సంవత్సరానికి ముగిసిన నాల్గవ త్రైమాసికం మరియు ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కంపెనీ ఆదాయాలను సమీక్షించేందుకు బ్రైట్‌కామ్ గ్రూప్ బోర్డు 2023 మే 30న సమావేశమైంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి ఏకీకృత ఆదాయం రూ.7396.77కోట్లు మరియు పన్నుల తరువాత ఆదాయం రూ.1370.99 కోట్లతో కంపెనీ పటిష్టమైన ఆర్థిక సంవత్సరాన్ని నివేదించింది.

ముఖ్యాంశాలు

- గత ఏడాదితో పోలిస్తే ఏకీకృత ఆదాయాలు 47.36 % పెరిగాయి మరియు పన్నుల తరువాత లాభం 50.30% పెరిగాయి.
- ఇబిఐటిడిఎ (వడ్డీ, పన్నులు, తరుగుదల మరియు రుణ విమోచనకు ముందు ఆదాయాలు) గత ఏడాదితో పోలిస్తే 43.96% పెరిగింది.
- వార్షిక ప్రాతిపదికన కంపెనీ ఈక్విటీపై రాబడి (ఆర్ఓఈ) దాదాపు 19.58%కు చేరుకుంది. గ్రూప్ స్వతంత్ర మరియు ఏకీకృత ప్రాతిపదికన సున్నా రుణాన్ని కలిగి ఉన్నందున, ఈ ఆర్ఓఈ రుణం లేనిదని కూడా మేము హైలైట్ చేయాలనుకుంటున్నాము. ఈ కీలక నిష్పత్తిని మెరుగుపరచడంపై మేము దృష్టి పెడుతున్నాము.
- అదనంగా, మేము ఆపరేటింగ్ ఉచిత నగదు ప్రవాహాన్ని సుమారు రూ.436.76 కోట్లు సాధించాము.

**ఆదాయం పెరగడంలో ప్రధాన చోధకాలు**

- క్లయింట్ సంబంధం సంవత్సరాలుగా మరింత వృద్ధి చెందింది.
- మెరుగైన క్లయింట్ సంతృప్తి అనేది కొత్త క్లయింట్ సముపార్జనలకు దారితీసింది.
- కొత్త భౌగోళిక ప్రదేశాలకు విస్తరించడం, ముఖ్యంగా యూరప్‌కు
- డిజిటల్కైజేషన్ పెరుగుతున్నది
- యాడ్-టెక్ పరిశ్రమ వృద్ధి చెందుతున్నది
- కొత్త క్లయింట్‌ల అధిక వాలెట్ వాటాను పొందడానికి కొత్త ఉత్పత్తులను జోడించడం. సంవత్సరంలో అదనంగా, మేము వీటి గురించి జోడించాము:
- 260 గ్లోబల్ ఏజెన్సీలతో సంబంధాలు
- 15 నూతన అడ్వర్‌టైజింగ్ ఏజెన్సీలు
- 630 ప్రత్యక్ష ప్రకటనదారులు
- 650ం పెద్ద పబ్లిషర్లు
- 50,000ం లాంగ్-టెయిల్ పబ్లిషర్లు

పైన పేర్కొన్న అభివృద్ధి బ్రైట్‌కామ్ కోసం మెరుగైన ఇసిపిఎమ్‌లకు దారితీసింది. బీ-లోకల్ ఎక్స్ఛేంజ్ మరియు బ్రైట్‌కామ్ వీడియో ప్లేయర్, కొత్త ఉత్పత్తి సాంకేతికత పరిచయాలు రెండూ, మొత్తం వ్యాపార వృద్ధికి గణనీయంగా దోహదపడటం ప్రారంభించాయి. పైన పేర్కొన్న అంశాలు, 'డిజిటల్ అడ్వర్టైజింగ్ మీడియా'లో మొత్తం వృద్ధి మరియు భౌగోళిక ప్రాంతాలలో మా అన్ని ఆపరేటింగ్ టీమ్‌ల ద్వారా క్లయింట్ ఫోకస్‌తో కలిపి బలమైన వృద్ధిని అందించడంలో సహాయపడింది. బ్రైట్‌కామ్ గ్రూప్ ప్రత్యక్ష విక్రయదారులు, బ్రాండ్ అడ్వర్‌టైజర్లు, మార్కెటింగ్ ఏజెన్సీలకు సమగ్ర ఆన్‌లైన్ లేదా డిజిటల్ మార్కెటింగ్ సేవలను అందించే ప్రముఖ గ్లోబల్ ప్రొవైడర్. కంపెనీ మూడు ప్రధాన విభాగాలుగా విభజించబడింది: (1) మీడియా (యాడ్-టెక్ మరియు డిజిటల్ మార్కెటింగ్), (2) సాఫ్ట్‌వేర్ సేవలు మరియు (3) ఫ్యూచర్ టెక్నాలజీస్. కంపెనీ ప్రాథమిక క్లయింట్లు ఎండ్ అడ్వర్‌టైజర్లు, ఏజెన్సీలు, పబ్లిషర్లు, అంతేకాకుండా యాడ్ ఎక్స్ఛేంజెస్, నెట్‌వర్క్ లను కూడా కలిగి ఉంటారు.